



# ఈకాలం వార్త

THE HONEST TELUGU DAILY






బుధవారం 08-04-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :160 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల

# మా ఎజెండా పూర్తి కాలేదు



దిల్లీ: చట్టసభల్లో 33% సీట్లను మహిళలకు కేటాయించేందుకు ప్రస్తుత సర్కారు పూర్తిగా కట్టుబడి ఉంది. 2029 సార్వత్రిక ఎన్నికల నుంచే దీన్ని అమలు చేయాలనుకుంటున్నాం. కాంగ్రెస్ హయాంలో భాజపా కార్యకర్తలు ఎమర్జెన్సీ సమయంలో, ఆ తర్వాత అనేక రకాల అణచివేతను ఎదుర్కొన్నారు. చాలామంది ప్రాణత్యాగం చేశారు. హింస ఒక రాజకీయ సంస్కృతిగా మారిన పశ్చిమబెంగాల్, కేరళల్లో ఇది ఇంకా ఎక్కువ" అని ప్రధాని తెలిపారు.

- ఒకే దేశం.. ఒకే ఎన్నిక, ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) అనేవి రెండూ భాజపా ఇంకా పూర్తి చేయాల్సిన ఎజెండాలో ఉన్నాయని, వాటిపై సానుకూలంగా ముందడుగులు పడుతున్నాయని ప్రధాని మోదీ తెలిపారు.
- భాజపా 47వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పార్టీ కార్యకర్తల్ని ఉద్దేశించి ఆయన వర్చువల్‌గా ప్రసంగించారు.
- తమ మిషన్ కొనసాగుతోందని, పెండింగులోని రెండు అంశాలపై చర్చిస్తూ.. చెప్పుకోదగ్గ పురోగతి సాధించామని చెప్పారు.

ఈకాలం హైదరాబాద్

# వార్ ఎఫెక్ట్.. 10వేలకు పైగా విమాన సర్వీసులు రద్దు








## సబ్సిడీ పేరట అన్నదాతకు...

# కుచ్చుటోపి!


## రైతు పనిముట్లలో గోల్ మాల్

### చోద్యంచూస్తున్న ఆదిలాబాద్ జిల్లా అధికారులు


### ఒక్కో పనిముట్టుకు రూ. 10 వేలు వసూలు


ఈకాలం హైదరాబాద్

రైతులకు పనిముట్ల పంపిణీ పేరట ఆదిలాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై అన్నదాతకు కుచిటోపి బిగిస్తున్నారు. తెలంగాణ అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఇంప్లిమెంట్ సబ్సిడీ 2025 - 26 పేరిట అమలవుతున్న రైతు పనిముట్ల స్కీం లో భారీగా స్కామ్ జరిగినట్లు తెలుస్తోంది. రైతులకు వ్యవసాయం చేసుకోవడానికి అవసరమయ్యే నాగళ్ళు, రోటవేటర్లు తదితర సామాగ్రిని 50% వరకు సబ్సిడీపై వ్యవసాయ శాఖ అందిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సామాగ్రి కోసం అధికారులు ప్రకటించిన డి డి వ్యయాన్ని ఇప్పటికే వేలాదిమంది రైతులు ప్రభుత్వానికి కట్టేశారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా.. ఆయా రైతులకు పనిముట్లను అందజేసే సమయంలో కాంట్రాక్టర్లు అదనంగా రైతుల నుండి రూ. 5 వేల నుంచి 10,000 వసూలు చేస్తున్నారు. ఎందుకు డబ్బులు ఇవ్వాలని అడిగితే మీరు ఆర్డర్ చేసిందానికంటే పెద్ద పనిముట్లను ఇస్తున్నామని కాంట్రాక్టర్లు బుకాయించడం విడ్డూరంగా ఉంది. ఈ నేపథ్యంలో రైతులు కాంట్రాక్టర్లతో గొడవలు పడుతున్నారు. మరి కొంతమంది కాంట్రాక్టర్ అడిగిన అదనపు వ్యయాన్ని ఈ ఫోన్ పే, నగదు రూపంలో ఇచ్చేస్తున్నారు. దీన్ని అరికట్టాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు.



"ఓ రైతు కాంట్రాక్టర్ కు రూ. 5వేలు ఫోన్ పే చేసిన చిత్రం ఇది"






"ఈ విషయమై ఆదిలాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ ను వివరణ కోరగా.. రైతులు అడిగినదానికంటే విలువ ఎక్కువ అయిన వస్తువులు ఇస్తేనే కాంట్రాక్టర్ డబ్బులు తీసుకుంటున్నాడని చెప్పారు."

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న డి ఎం హెచ్ ఓ. డా. తుకారాం రాథోడ్

బూర్గంపాడు :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజ పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలోని భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బూర్గంపాడు మండలంలో నిర్వహించిన ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్ సక్రియంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కేజీబీవీ బాలికల పాఠశాల ఆధ్వర్యంలో, పిహెచ్‌సీ ఎం.పి. బంజారా ఆరోగ్య సిబ్బందితో కలిసి నిర్వహించారు. ర్యాలీ కేజీబీవీ పాఠశాల ప్రాంగణం నుండి ప్రారంభమై బూర్గంపాడు బస్టాండ్ వరకు సాగింది. ఈ ర్యాలీలో విద్యార్థులు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని ఆరోగ్యం శ్రేయస్సుపై అవగాహన నినాదాలు చేశారు. అనంతరం పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేయగా, డీఎంఅండ్‌హెచ్ఓ డా. తుకారాం రాథోడ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆరోగ్య సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు.



ఆయన ఆరోగ్య అవగాహన యొక్క ప్రాముఖ్యతను వివరించి, ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవ థీమ్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. తుకారాం రాథోడ్ డీఎంఅండ్‌హెచ్ఓ. డా. నవీన్ మెడికల్ ఆఫీసర్, పిహెచ్‌సీ ఎం.పి. బంజారా, మోహన్ డీపీఎంఓ ఎం.పి. హెచ్. ఈ.ఓ రవి, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. తదుపరి, డీఎంఅండ్‌హెచ్ఓ డా. తుకారాం రాథోడ్, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఎం. శ్రీధర్ తో కలిసి భద్రాచలం డై. డీఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో 7 ఉపకేంద్రాల ఆశా కార్యకర్తల కోసం నిర్వహించిన ఆశా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆశా కార్యకర్తల రికార్డులను పరిశీలించి, వారి పనితీరు సాధనలపై అభిప్రాయాలను సేకరించారు. ముఖ్యంగా క్రింది అంశాలపై సమీక్ష నిర్వహించారు. గర్భిణీ మహిళల నమోదుఅధిక ప్రమాద గర్భధారణల గుర్తింపు నిర్వహణ ప్రారంభ దశలో ఏ ఎన్ సీ నమోదు మెరుగుదల ఈ కార్యక్రమంలో డా. తుకారాం రాథోడ్ డీఎంఅండ్‌హెచ్ఓ, డా. ఎం. శ్రీధర్ డై. డీఎంఅండ్‌హెచ్ఓ, డా. శరత్ ఎం.ఓ, ఆర్బీఎస్కే), సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఎంఫిహెచ్ఏలు, ఎం.పి. హెచ్. ఈ.ఓ గోండి వెంకటేశ్వర్లు, ఆశా కార్యకర్తలు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.,

# కరెంటు కష్టాలు ఇంకెన్నాళ్ళు...

కన్నులుండీ చూడలేని గుడ్డిబతుకులు మావి అంటూ ఆవేదన వ్యాఖ్య చేస్తున్న ఆదివాసి గిరిజనులు...ఆ గిరిజన గ్రామాలకు కరెంటు సప్లై ఇవ్వండి అంటూ ఎలక్ట్రిసిటీ ఏఈ కి వినతిపత్రం అందజేసిన స్థానిక సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరామ్ నాయక్..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ, మోతెపట్టి నగర్ పంచాయతీలలో గల శ్రీరాంపురం పాయం ఎస్టీ కాలనీ మరియు చింతకుంట గ్రామాల ప్రజలు దశాబ్దాలుగా అక్కడ నివసిస్తున్నారు. అరకొర వసతులతో.. కనీస మౌలిక సదుపాయాలు లేకపోయినా తమ భవిష్యత్తు ఆ గ్రామాల్లోనే అనుకుని జీవనం సాగిస్తూ పలు మార్లు అధికారులకు, నాయకులకు వినతి పత్రాలు అందజేసినా ఫలితం లేకపోవడంతో నిరాశగా మిగిలిపోయారు. కరెంటులైను వేయటానికి ప్రయత్నించినప్పుడు ఫారెస్ట్ అధికారులు అడ్డుకున్నారని ఇప్పటికైనా మాకు న్యాయం చెయ్యండి అని ఐటిడిఎ పీవోకి సైతం వినతి పత్రాన్ని అందించినా ఫలితం శూన్యం కావటంతో..తానే భాధ్యతగా వ్యవహరిస్తూ ఆ ఆదివాసీ గిరిజన ప్రజల తరపున జిల్లాకలెక్టర్ కు కనీస మౌలిక వసతుల పై వినతి పత్రాన్ని అందించిన సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరామ్ నాయక్.. అలాగే బూర్గంపాడు కరెంట్ ఏఈ కి సైతం వినతి పత్రాన్ని అందించి తన ఔదార్యాన్ని చాటుకున్న సర్పంచ్..ఇకనైనా అధికారులు స్పందించి తమ



గ్రామాలకు కరెంటు సరఫరా అందించాలని ముక్త కంఠంతో వేసుకుంటున్న ఆ రెండు గ్రామాల గిరిజన ఆదివాసీలు...

# ఇల్లంతకుంట బ్రహ్మోత్సవాలు విజయవంతం.. సేవలందించిన వారికి కృతజ్ఞతలు

**– దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు**

ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరిగిన బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిశాయని దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు. సుమారు 13 రోజుల పాటు కొనసాగిన ఈ ఉత్సవాల్లో భక్తులకు అన్ని విధాలుగా సహకరించిన ప్రతి శాఖకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జమ్మికుంట కాటన్ మిల్లర్లు, ఉడికించిన బియ్యం మిల్లర్లు, సాధారణ బియ్యం మిల్లర్లు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలు భక్తులకు ఎంతో ఉపయుక్తమయ్యాయని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ,



రహదారులు--భవనాల శాఖ, ఆరోగ్య శాఖ, రాష్ట్ర రవాణా సంస్థ, రెవెన్యూ శాఖ, 108 అంబులెన్స్ సేవలు, మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, 18 గ్రామాల పంచాయతీ సిబ్బంది, దేవస్థానం అధికారులు, అర్చకులు, సిబ్బంది, ముద్రిత మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సహకారం విశేషమని కొనియాడారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకున్న పోలీసు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. వారికి శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గోలి కిరణ్, గోడిశాల పరమేష్, కారింగుల రాజేందర్, సింగిరెడ్డి గోపాల్, కురిమిండ్ల చిరంజీవి, ఎడ్ల కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతలు తమ విధులను ఉత్సాహంతో నిర్వహించాలి

**– ప్రపంచ ఆరోగ్య దినోత్సవంలో పాల్గొన్న కలెక్టర్**



పాల్వంచ :పాల్వంచ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారికి సకాలంలో చికిత్స అందించాల్సిన అవసరం ఉందని సూచించారు. అలాగే ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాలని తెలిపారు. అదేవిధంగా అవార్డు గ్రహీతలు తమ విధులను మరింత ఉత్సాహంతో నిర్వహించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను అందజేయడం జరిగింది. అంతేకాకుండా ఉన్నత విద్య కోసం వెళ్తున్న వైద్యాధికారులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ స్పందన, డాక్టర్ తేజశ్రీ, డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ మధువర్ణ, డాక్టర్ ప్రతాప్, డాక్టర్ దినేష్, డాక్టర్ రాకేష్, డాక్టర్ హరీష్, సూపర్వైజర్లు, ఆశా వర్కర్లు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ..



కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం తుజాల్‌పూర్ గ్రామంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన పార్టీ గ్రామ అధ్యక్షుడు బురెగారి స్వామి గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి పార్టీ ఎదిగింది అని తెలంగాణలో 40 లక్షల పార్టీ సభ్యత్వ నమోదు చేసి దేశంలోనే ముందంజలో ఉన్నామని , పార్టీకి కార్యకర్తలే వెన్నుముకని , యువత రాజకీయాల్లోకి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు మెంబర్ ఇటికల సూర్యం, దేవరాజు గౌడ్, మెట్టు రవీందర్, తలారి విజయ్, పులి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పలు కార్యక్రమాలను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి..



కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం లో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ఉపాధి హామీ ఫార్మేషన్ రోడ్డు యాడారం మరియు శివరాం రెడ్డి పల్లి లో ఇందిరమ్మ ఇల్లు, నూతనంగా నిర్మించబోతున్న గ్రామపంచాయతీ భవనం జడ్పిహెచ్ఎస్ యాడారం పరిశీలించడం జరిగింది. బీబీపేట్ ప్రాథమిక హాస్పిటల్ లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా డాక్టర్ ఏఎన్ఎం ఆశా వర్కర్స్ కు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణ చంద్రోదయ కుమార్, ఏపీవో రజిని, నారాయణరెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ అధికారులు పాల్గొన్నారు.

# లహుజి శక్తి సేన యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ను ప్రారంభించిన యువకులు..




కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలోని ఎస్సీ కమిటీ హాల్ వద్ద లహుజి శక్తి సేన యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా లహుజి శక్తి సేన యూత్ యువకులు మాట్లాడుతూ.ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున బస్సు కోసం వచ్చే ప్రయాణికులు,రోడ్డు వెంట వెళ్లే వివిధ గ్రామాల ప్రజల దాహం తీర్చుకునేందుకై చలివేంద్రం ప్రారంభించామని యువకులు తెలిపారు.

# నల్లమల టైగర్ రిజర్వ్ "గ్రే హార్న్ బిల్" అరుదైన జాతి పక్షుల సందడి

**– చెట్టు గుహల్లో గూడు కట్టే విధానంలో ప్రత్యేకతగా నిలిచిన పక్షి**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం నల్లమల టైగర్ రిజర్వ్ ప్రాంతంలో "గ్రే హార్న్ బిల్" అరుదైన జాతి పక్షుల సందడి పెరిగింది. అరుదైన జాతి పక్షులు ప్రత్యేకమైన వంకర ముక్కుతో, గట్టిగా వినిపించే కేకలతో ఈ ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటున్నాయి. ఈ అరుదైన జాతి పక్షులు పండ్లు, చిన్న పురుగులను ఆహారంగా తీసుకునీ జీవనం కొనసాగిస్తుంటాయి. అదేవిధంగా ఈ అరుదైన జాతి పక్షులు అడవుల్లో విత్తనాల వ్యాప్తికి సహాయపడుతున్నాయి. ఈ జాతి పక్షి తాను ఉండడానికి చెట్టు గుహల్లో గూడు కట్టే విధానం ప్రత్యేకతగా నిలుస్తుంది. అటవీ సమతుల్యతకు ఈ అరుదైన జాతి పక్షులు కీలకమని ఫారెస్ట్ బీట్ అధికారి హనుమంతు నాయక్ తెలిపారు.

# బీఎస్పీ ఆధ్వర్యంలో జరిగే అంబేద్కర్ 135వ జయంతి భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి.

- హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ అంబాల ప్రభాకర్(ప్రభు).

బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహెన్జీ కుమారి మాయావతి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని నాలుగు జోన్లుగా విభజించింది. అందులో భాగంగా అదిలాబాద్ జోన్ (వన్) పరిధిలో అదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ జహీరాబాద్ పార్లమెంటరీ స్థాయిలో భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ లోని మహాత్మ జ్యోతి రావు పూలే (సర్కస్ గ్రౌండ్) మైదానంలో ఈనెల 14న సాయంత్రం బి.ఎస్.పి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నామని తెలిపారు. మంగళ వారం



జమ్మికుంట పట్టణంలో గాంధీ చౌరస్తా వద్ద అంబేద్కర్ జయంతి వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనారిటీ అగ్రవర్ణ పేదలందరూ, బహుజన సమాజ్ పార్టీ నాయకులు అంబేద్కర్ అభిమానులు అంబేద్కర్ సంఘ నాయకులు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్లమెంట్ ఇన్చార్జ్ దొడ్డే శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు గిన్నారపు మహేందర్, బీఎస్పీ ఎమ్మెల్యే ఎంపీ కాంటెస్ట్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య, హుజూరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు మంద సమ్మయ్య, హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వేల్పుల మల్లేష్, జమ్మికుంట మండల అధ్యక్షులు దాసరపు మహేందర్, బీసీ సంఘాల సమన్వయ కమిటి హుజూరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు మామిండ్ల మల్లయ్య యాదవ్,సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ మంద జగన్, గంగారపు ప్రశాంత్, అంబాల అంజి, గంగారపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను పున ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే

- సొంత ఖర్చులతో మరమ్మత్తులు చేయించిన రాజుకు సన్మానం






నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ఏయుపిఎస్ ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పున: ప్రారంభించారు. గతంలో పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారడంతో అచ్చంపేట పట్టణానికి చెందిన రాజు అనే వ్యక్తి పాఠశాలను దత్తత తీసుకొని సొంత ఖర్చులతో మరమ్మత్తులు చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం ఐదు కొత్త గదులను నిర్మించి వాటితోపాటు మంచినీటి శుద్ధి యంత్రం, టాయిలెట్లు, విద్యార్థులకు షూ, టై, బెల్ట్ వంటి మౌలిక వసతులను కల్పించారు ఆయన చేసిన ఈ సామాజిక సేవను గుర్తిస్తూ అచ్చంపేట పెరిక సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రంగాపురం రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న ప్రభుత్వ విప్

ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ మండల పూజలకు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకొని ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను పూలమాలలతో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లయ్య, ఆలయ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి, రామకృష్ణ, రాజయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. బాలయ్య ప్రాంగణంలో నిర్వహించినటువంటి ప్రత్యేక పూజ కార్యక్రమానికి గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## అమ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ రహీం కి సన్మానం

- గిరిజన కార్పొరేషన్ రిటైర్డ్ ఉద్యోగి సాయిబాబా జర్నలిస్ట్ సరిత



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో ఓటమి గెలుపులలో కూడా 35 సంవత్సరాలుగా నిజాయితీగా పనిచేస్తున్న అబ్దుల్ రహీం గతంలో మార్కెట్ కమిటీ నెంబర్ గా అలాగే మండల కో-ఆప్షన్ మెంబర్ గా గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి 11వేల మెజార్టీ ఎమ్మెల్యే గారికి తెచ్చి న ఒక సభ్యునిగా సర్పంచ్ ఇస్లావత్ మంజులను 1200 ఓట్ల మెజార్టీతో గెలిపించిన ఘనత పార్టీని ఎంతో కట్టుదిట్టంగా చేసి గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా తన పదిమంది కాంగ్రెస్ పెద్దలచే ఆలోచన చేసి వారికి ఆర్థిక సాయం చేయడంలో ముందుండి పనిచేసిన అబ్దుల్ రహీమ్ ను అలాగే ఉమామహేశ్వర పాలకమండలి సభ్యురాలు శోభ వెంకటరమణ ఇస్లావత్ త్ మంజుల రాజారామ్ నాయక్ ను మార్కెట్ కమిటీ మెంబర్ నంది హనుమంత్ రెడ్డిని శాలువాలతో సన్మానించి అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. భవిష్యత్తులో ఇంకా ముందు ముందు ఎన్నో పదవులు పొందాలని ఈ సందర్భంగా పూరి సాయిబాబా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షరీఫ్, గిరిజన కార్పొరేషన్ గూడెం క్లర్క్ రాములు, పగిడి పాల కృష్ణయ్య కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక ఆవరణ చుట్టూ శుభ్రం



దమ్మపేట గ్రామంలోని హిందూ స్మశాన వాటికలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు, కంప చెట్లతో అక్కడికి వచ్చే వారికి అసౌకర్యంగా ఉండటంతో పాటు పాడే పట్టుకొని దహనం చేసే వద్ద తిరగలేని పరిస్థితిని స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు గుర్తించి మంగళవారం జేసిబితో స్మశాన వాటిక ఆవరణ చుట్టూ శుభ్ర పరిచారు. ఈ పనుల పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అమ్రాబాద్ మండల కేంద్రంలో అమరేశ్వర ఆలయంలో భారీ చోరీ

- దొంగల కోసం గాలింపులు చేపట్టిన పోలీస్ క్లూస్ టీం





నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలోని శ్రీ అమరేశ్వర స్వామి ఆలయంలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డ సంఘటన మండల కేంద్రంలో కలకలం రేపింది. గర్భ గుడిలోకి చొరబడి స్వామివారి తొడుగు మరియు అమ్మ వారి కిరీటం అదేవిధంగా చేతి తొడుగులతో పాటు వెండి మాంగల్యాన్ని ఎత్తుకెళ్లినట్టు ఆలయ కమిటీ సభ్యులు సమాచారం ఇచ్చారు. వీటి విలువ సుమారు 5 లక్షల రూపాయలు ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీం సహాయంతో దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, శీను , వెంకటయ్య ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వరావుపేట నూతన తహసిల్దార్ ని సన్మానించిన వాసవి క్లబ్ మెంబర్స్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మున్సిపాలిటీ మండల తాసిల్దార్ డి కిషోర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని వాసవి క్లబ్ మరియు ఆర్యవైశ్య సంఘం వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఈ సందర్భంగా శాలువా కప్పిపూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు ప్రజలకు పారదర్శకంగా సేవలు అందిస్తూ మండల అభివృద్ధి కృషి చేయాలని వారి కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వాసవి క్లబ్ జోన్ చైర్మన్ జల్లిపల్లి దేవరాజు మహాత్మా ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్

అధ్యక్షులు సమయమంతులమోహన్ గంగాధర్ రావు సెక్రెటరీ ఉప్పల పవన్ కుమార్ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం మాజీ అధ్యక్షులుముత్తాసుమాకర్ఆర్యవైశ్య సంఘం మండల మాజీ అధ్యక్షులు కొణిజర్ల ఉమామహేశ్వ కంచర్ల భాస్కర్ రావు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లోకనాథ్ గుప్తా దూపకుంట్ల శ్రీనివాసరావు నడిపల్లి చందు తడికి మల్ల సురేష్ మొదలగు వారు పాల్గొనడం జరిగిన ది

## వెల్గటూర్ మండలంలో కిషన్ రావుపెట్ గ్రామంలో పలు మృతుల కుటుంబాలకు పరామర్శ







జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన అన్నమనేని ధర్మారావు మరియు కల్లు అంకయ్య మరియు గుమ్మడి వెంకటేష్ లా కుటుంబాలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , మాజీ ఎండపల్లి సింగిల్ విండో ఛైర్మెన్ మద్దుల గోపాల్ రెడ్డి పరామర్శించారు, కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోవడం చాలా బాధాకరం అని వారి కుటుంబాలకు అండగా ఉంటామని పేర్కొన్నారు , గుమ్మడి వెంకటేష్ కుటుంబ ఆర్థిక పరిస్థితుల గురించి తెలుసుకుని చలించి తక్షణమే 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమం లో మండలంలోని పలు గ్రామాల సర్పంచ్లు కిషన్ రావుపేట్ సర్పంచ్ కుమ్మరి సునీత వెంకటేష్ ,కందికట్ల అమృత రాజేష్ పడిధం లావణ్య మొగిలి , బెద్దల ప్రవీణ్ ,కోటిలింగాల ఆలయ ఛైర్మెన్ పూదరి రమేష్ ,నాయకులు మెరుగు నరేష్ గౌడ్ , నీలం శ్రీనివాస్ ,గూడ రాంరెడ్డి,ప్రదీప్ రెడ్డి , వినోద్ , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల



పాత పాల్వంచ 46వ డివిజన్ లో విస్తృతంగా పర్యటించిన కొత్వాల, కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి ప్రజలు తమ నివాస ప్రాంతాలను, పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలనీ రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుఅన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని పాత పాల్వంచ 46వ డివిజన్ గడియకట్టలో కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి తోకలిసి కొత్వాల విస్తృతంగా పర్యటించారు ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ లలో అధికారులు మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. నివాస ప్రాంతాల్లో డ్రైన్లు, రోడ్లు నిర్మించాలని, మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రాము, సిబ్బంది యూసుబ్, త్రిదేవ్, గడియకట్ట వాసులు దేశబోయిన వెంకటేశ్వర్లు, అగ్నిమండలం భాస్కర్, మసనం శరత్, కోసూరి కిరణ్, వంగా రమేష్, బూసి శ్రీను, యాటా నాని, బర్ల అన్వేష్, ధర్మరాజుల రమేష్, మెడికల్ నాని, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట పట్టణాన్ని మోడల్ సిటీగా తీర్చిదిద్దుతాం

**- పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం**
**- మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్...**

నర్సంపేట మున్సిపల్ పరిధిలోని 26వ వార్డు నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నేడు నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెండెం లక్ష్మీరామానంద్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా స్థానిక కౌన్సిలర్ మండల శ్రీదేవి-శ్రీనివాస్ తో కలిసి వార్డులో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ మాట్లాడుతూ... నర్సంపేట పట్టణాన్ని మోడల్ సిటీగా అన్ని రంగాలలో తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని,పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో 26వ వార్డులో ఇటీవల దాదాపు 90,00000/- రూపాయలతో మెయిన్ రోడ్డు నుండి జయశ్రీ థియేటర్ నుండి పెద్ద కాలువ వరకు సీసీ రోడ్డు, మెయిన్ రోడ్డు భవాని టెంట్ హౌస్ నుండి పెద్ద కాల్వ వరకు సీసీ రోడ్డు మరియు సైడ్ కాలువ, మెయిన్ రోడ్డు సెంట్రల్ బ్యాంకు నుండి పెద్ద కాలువ వరకు సీసీ రోడ్డు మరియు కల్వర్టులు, పెద్ద కాలువ వెనుక కాలనీలో సీసీ రోడ్డు, పెద్ద కాలువపై డబుల్ సీసీ రోడ్డు, సంజీవని అనాధ ఆశ్రమం వద్ద దాదాపు 100 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. పార్టీలకతీతంగా వార్డులను అభివృద్ధి చేయడమే తమ కర్తవ్యంమన్నారు. శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు పర్యటనకు వచ్చినప్పుడు పలు హామీలను ఇవ్వడం జరిగిందని, ఎన్నికలు ముగిసి పాలకవర్గం ఏర్పడిన వెంటనే వాటిని అమలు చేసే దిశగా ముందుకు వెళ్తున్నామన్న విషయాన్ని వార్డు ప్రజలకు గుర్తు చేశారు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని తప్పక నెరవేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అంతే కాకుండా నేడు వార్డులో పర్యటిస్తున్నప్పుడు మా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. వార్డులో అవసరమైన సీసీ రోడ్లు, సైడ్ కాలువలు, పెద్ద కాలువపై అవసరమైన చోట కల్వర్టులు నిర్మాణాలు చేపట్టి వార్డు అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు. వార్డులోని నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి నీటి సమస్య రాకుండా చర్యలు చేపడతామన్నారు అదే విధంగా పారిశుద్ధ్యం సానిటేషన్ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాట భాస్కర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, వార్డు ఆఫీసర్లు కాట శ్రీనివాస్, సుష్మ, వార్డు జవాన్ మాదాసి భరత్, వార్డు



నాయకులు మేడం కుమార్, కొత్తగట్టు ప్రశాంత్, కొత్తగట్టు కుమార్, దేశీ సాయి పటేల్, కీసరి రాంబాబు, కాట అఖిల్, నల్గొండ వంశీ, మండల గణేష్, కొత్తగట్టు సాయిరాజు,ఊగ సాయి చరణ్, దేవోజు హేమంత్, చీకటి శివమణి, గుండెబోయిన కోటి, అడుప రాంబాబు, నాడెం రామకృష్ణ, రవి, శ్రీనివాస్, రమేష్, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..
21

## యువతకు క్రీడా స్ఫూర్తి పెంచేందుకు గౌతమీపురం క్రీడాకారులకు టీ షర్టు పంపిణీ చేసిన బూర్గంపాడు సర్పంచ్ మంద నాగరాజు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలోని గౌతమీపురం కాలనీ నందు సాయికిరణ్ 11 జట్టుకు టీ షర్టు పంపిణీ చేసిన బూర్గంపాడు సర్పంచ్ మందా నాగరాజు అనంతరం వారు మాట్లాడుతూ యువత చెడు మార్గాలకు చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని అంతేకాకుండా చదువుల్లో ముందుండాలని బూర్గంపాడు పేరు రాష్ట్రస్థాయిలో రాణించాలని ఆయన సూచించారు

## నంది మేడారం కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లింగారెడ్డి ని సన్మానించిన: న్యాయవాదులు



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా రెండోవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన గడ్డం లింగారెడ్డి మొదటి సారిగా జగిత్యాల జిల్లా ధర్మపురి కోర్టు కు విచ్చేసిన సందర్భంగా ధర్మపురి కోర్టు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామడుగు రాజేష్ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇమ్మడి శ్రీనివాస్ న్యాయవాదులు అప్పాల నిరంజన్ జాజాల రమేష్ బత్తిని ఇంద్రకరణ్ సిలివేరి మనోహర్ పలువురు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

# డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా హుజూరాబాద్‌లో ఉధృతి పోరాటం

**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిరాహార దీక్ష**
**- చిన్నపిల్లల నుంచి పెద్దల దాకా ప్రజల ఏకగ్రీవ నిరసన**
**- డంపింగ్ యార్డ్ రద్దు వరకు పోరాటం కొనసాగింపు**
**- ప్రజల ఆరోగ్యం, పర్యావరణం కోసం ఉద్యమం**



హుజూరాబాద్ పట్టణంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ప్రజా పోరాటం రోజురోజుకు ఉధృతమవుతోంది. చిన్నపిల్లల నుంచి పెద్దవారిదాకా అన్ని వయస్సుల ప్రజలు స్వచ్ఛందంగా ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటూ తమ వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. స్థానికులందరూ ఒక్కటై డంపింగ్ యార్డ్ రద్దు చేయాలనే డిమాండ్‌తో ముందుకు వస్తుండటం గమనార్హం. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిరాహార దీక్ష చేపట్టి ఉద్యమానికి మరింత బలం చేకూర్చారు. ఆయన దీక్షకు మద్దతుగా మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఐక్యతను ప్రదర్శిస్తున్నారు. ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి హాని కలిగించే ఈ డంపింగ్ యార్డ్‌ను తక్షణమే రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నిరసనకారులు "డంపింగ్ యార్డ్ వద్దు ఆరోగ్యమే మాకు కావాలి" అంటూ నినాదాలు చేస్తూ తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజల ఆందోళనను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు. డంపింగ్ యార్డ్ రద్దు అయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత విస్తరిస్తామని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. ఈ పోరాటం హుజూరాబాద్ ప్రాంతంలో ఒక సామూహిక ప్రజా ఉద్యమంగా మారుతోంది.

## రైతుని రారాజు చేయడమే డెకో సీడ్స్ లక్ష్యం

**- డెకో - 715 విత్తనంతోనే రైతన్నకు అధిక దిగుబడి**
**- నర్సంపేట సేల్స్ ఆఫీసర్ రాజ్ కూమార్...**



మొక్కజొన్న సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ, అధిక దిగుబడిని ఇచ్చే విత్తనాలను ఎంచుకోవడం ద్వారా రైతులు మంచి లాభాలు పొందవచ్చని డెకో సీడ్స్ నర్సంపేట మార్కెట్ సేల్స్ ఆఫీసర్ నాంపెల్లి రాజ్‌కుమార్ అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని లక్నెపెల్లి గ్రామంలో డెకో సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో రాజుల పాటి ఐలయ్య పంట పొలం వద్ద డెకొ -715 హైబ్రిడ్ మొక్క జొన్న విత్తనం పై 'రైతు క్షేత్ర ప్రదర్శన' నిర్వహించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..(డెకో -715 ) రకం మొక్కజొన్న విత్తనం తక్కువ పెట్టుబడితో, చీడపీడలను తట్టుకొని నాణ్యమైన మరియు అధిక దిగుబడిని ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా కంకి కండె చివరి వరకు నిండుగా గింజలు ఉంటాయని,గింజ బరువుగా ఉండటంతో పాటు,మార్కెట్‌లో మంచి ధర పలుకుతుందని రైతులకు వివరించారు.?అనంతరం ఈ సందర్భంగా రైతు ,తాను సాగు చేసిన డెకో 715 పంట ఎదుగుదల,కంకి పరిమాణంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ తన అనుభవాలను తోటి రైతులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్నెపెల్లి హరిహర ఫర్టిలైజర్స్ డీలర్ ఇజ్జగిరి నరసింహస్వామి, లక్నెపెల్లి గ్రామ రైతులు, పాల్గొన్నారు.

# గోపాలపురంలో రిటైనింగ్ వాల్ పనులకు శంకుస్థాపన

**- వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**

56వ డివిజన్ - గోపాలపురం కాలనీలకు వరద కష్టాల నుంచి విముక్తి రూ. 4 కోట్లతో రిటైనింగ్ వాల్ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ గోపాలపురం కాలనీల ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, మొంథా తుఫాన్ ప్రభావంతో గోపాలపురం ఊర చెరువు గట్టు తెగిపోవడంతో సమీప కాలనీలు జలమయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ఈ సమస్యను సీరియస్‌గా తీసుకొని ప్రభుత్వం నుండి రూ. 4 కోట్ల నిధులను మంజూరు చేయించారు. ఈ నిధులతో చెరువు గట్టు వద్ద నిర్మించనున్న పటిష్టమైన రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు నేడు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి మరియు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో కలిసి కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ గతంలో వరదల వల్ల గోపాలపురం ప్రజలు పడ్డ కష్టాలను చూసి చలించిపోయామని,మళ్లీ అలాంటి పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతోనే యుద్ధప్రతిపాదికన నిధులు కేటాయించినట్లు తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణంతో చెరువు కట్ట పటిష్టమవడమే కాకుండా, లోతట్టు ప్రాంతాలకు వరద ముప్పు తప్పుతుందని భరోసా ఇచ్చారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని, నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేసి



ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు,మున్సిపల్ అధికారులు మరియు భారీ సంఖ్యలో కాలనీ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. తమ ప్రాంత సమస్యను గుర్తించి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకి, ప్రభుత్వానికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## దమ్మపేటలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



దమ్మపేట గ్రామపంచాయతీ పరిధిలో పలు డ్రైనేజీలో చెత్త, చెదారం పేరుకుపోయి మురికి కాల్వల్లో దుర్వాసన వెదజల్లుతుంది అని గ్రామస్తులు సర్పంచ్, వార్డు సభ్యులకు ఫిర్యాదు చేశారు. తదనుగుణంగా పారిశుద్ధ్య పనులను గత రెండు వారాలుగా ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మురికి కాలువలను శుభ్రం చేసి ఎప్పటికప్పుడు తీసిన మట్టిని తొలగించే పనులు చేపడుతున్నారు. ఇండ్ల ముందు మురుగు నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి డ్రైన్లు తీయిస్తున్నారు. డ్రెయిన్లలో ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని దించి శుభ్రం చేయిస్తున్నారు. అదేవిధంగా చెత్తా చెదారాన్ని ఇంటింటా తిరుగుతూ సేకరించి వాహనంలో తరలిస్తున్నారు. ప్రజలు ఇండ్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి అంటూ పారిశుధ్య సిబ్బందికి సహకరించాలి అని మంగళవారం ప్రజలకు పాలక వర్గ సభ్యులు అవగాహన కల్గిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, గ్రామస్తులు పగడాల రాంబాబు, పంచాయతీ సిబ్బంది కుప్పాల విజయ్, కొప్పర్తి సింగ్, మహాదేవ సాయి, నల్లూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కంటి శిబిరాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు



వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మధుమేహ (డయాబెటిస్) వ్యాధిగ్రస్తులలో కంటి సమస్యలను ముందస్తుగా గుర్తించి, చికిత్స అందించేందుకు ఉద్దేశించిన 'మిషన్ దృష్టి' కార్యక్రమం పెబ్బేరు మున్సిపాలిటీలో ఏర్పాటు చేశారు. మంగళవారం రెండో వార్డులోని సబ్ సెంటర్ (బి) అంగన్వాడిలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి,కౌన్సిలర్లు పర్వీన్ షకీల్, తాటికొండ కృష్ణ, వైద్య శిబిరాన్ని సందర్శించి పరిశీలించారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. హరిత , స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని, ప్రభుత్వ ఆరోగ్య పథకాలు మరియు వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు, పలు పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149